# మెస్సయ్యా రాకను ప్రవక్తలు ప్రవచించారు

పిల్లలకు బోధించేవారు P8b విధిగా అధ్యయనం చేయాలి

**1. మెస్సయ్యాను గూర్చిన ప్రవచనాలు బోధించడానికి ప్రార్థన పూర్వకంగా సిద్ధపడండి.**

**ప్రార్థన :** "పరలోకమందున్న మా తండ్రీ! దయచేసి మెస్సయ్యా అయిన యేసురాక ద్వారా నీవు ఎన్ని ప్రవచనాలను నెరవేర్చావో నా సంఘం తెలుసుకొని సంతోషించడానికి సహాయం చేయండి. యేసు తిరిగి రానైయున్నాడని నిరీక్షించునట్లుగా సహాయం చేయండి."

## నేపథ్యాన్ని గూర్చిన సూచనలు

**సూచన–ఎ :** "మెస్సయ్య" అనే పేరు యూదులు పాతనిబంధన కాలంలో రాజులకు ఇచ్చిన పేరు. ఈ పేరున ఒక గొప్ప రాజు ఏదో ఒక రోజున వచ్చి ప్రపంచమంతా పాలిస్తాడని వారు నమ్మేవారు. మెస్సయ్య అనగా "అభిషిక్తుడు" అని అర్థం. ఈ పదం క్రీస్తుగా అనువదించబడింది. అయితే యేసుక్రీస్తు అనగా మెస్సయ్య యేసు అని అర్థం.

**సూచన–బి :** యూదులకు 4 వేల సంవత్సరాల చరిత్ర ఉంది. వారి పితరుడైన అబ్రాహాము నుండి అది మొదలౌతుంది. రెండు వేల సంవత్సరాలపాటు వారు మెస్సయ్యారాక కోసం ఎదురుచూసారు. ఆయన వచ్చినప్పుడు అనేకులు విశ్వసించారు. కాని అందరూ విశ్వసించలేదు. రెండు వేల సంవత్సరాల తర్వాత ఇప్పుడు చాలా మంది యూదులు యేసే మెస్సయ్య అని నమ్ముతున్నారు. ఇంకా చాలామంది నమ్మడంలేదు. నమ్మని యూదులంతా ఇంకా మెస్సయ్య రాకకోసం ఎదరుచూస్తున్నారు.

**సూచన–సి :** బైబిల్ సత్యమనీ యేసే మెస్సయ్య అని మనకు తెలియడానికి చాలా కారణాలున్నాయి. 1) దేవుడు మాత్రమే చేయగల పనులు యేసు ఎన్నో చేసాడు. 2) యేసు నామాన మనం చేసే ప్రార్థనలకు దేవుడు జవాబిస్తాడు. 3) యేసు యొక్క అద్భుతాలను మరియు దర్శనాలను మనం చూసాము. 4) యేసు అన్ని ఆత్మల కంటే బలవంతుడు. 5) కీస్తు మనకు సంతోషాన్ని మరియు సమాధానాన్ని దయచేస్తాడు. 6) క్రీస్తు వంటివారు ఎవ్వరూలేరు. 7) విశ్వాసుల హృదయాలలో నివసిస్తున్న పరిశుద్ధాత్మడే మనలోని సత్య ఆత్మకు సాక్షి.

మనం నమ్మడానికి ఇంకొక కారణం ఏమిటంటే ఎంతో కాలం క్రితమే బైబిల్‌లో కొన్ని వందల ప్రవచనాలు ఇవ్వబడ్డాయి. అందులో చాలా వరకు ఇప్పటికే నిజమయ్యాయి. పాత నిబంధనలో ప్రవక్తలు మెస్సయ్యా రాకపై 210 ప్రవచనాలు ప్రకటించారు. వాటిలో సుమారుగా 150ప్రవచనాలను యేసు నూతన నిబంధనలో నెరవేర్చాడు. ఆయన ఈ లోకానికి తిరిగి వచ్చినప్పుడు మిగతా ప్రవచనాలు నెరవేర్చుతాడు.

**సూచన–డి :** యూదులు మరియు యూదులు కానివారు ఎవరైతే వాగ్దానం ప్రకారం మెస్సయ్య వచ్చాడని ఆయనే యేసు అని నమ్ముతారో వారే క్రైస్తవులు. వాగ్ధాన ప్రకారం మెస్సయ్యా అయిన యేసు ఏదో ఒక రోజు తిరిగి ఈ లోకానికి వస్తాడని క్రైస్తవులు నమ్ముతారు.

## పాత నిబంధన ప్రవచనాలను నూతన నిబంధనలో వాటి నెరవేర్పుతో పోల్చండి.

- **యెషయా 9:6–7తో మత్తయి 2:1–11** పోల్చండి. రాజుగా జన్మించబోయే ప్రత్యేకమైన బాలుని గూర్చి దానిలో వ్రాయబడింది.
- **మీకా 5:1తో మత్తయి 2:1–11**; యేసు జన్మించిన స్థలం గూర్చి.
- **యెషయా 11:1–4తో మత్తయి 5:1–12** పేదవారిని మరియు సాత్వీకులను జ్ఞానంతో నడుపుటను గూర్చి.
- **యెషయా 53:4తో మత్తయి 8:14–17**; ప్రజల రోగాలను స్వస్థపర్చుటను గూర్చి.
- **ద్వితి 18:15తో యోహాను 6:10–15;** ప్రజలకు ఆశ్చర్యముగా ఆహారము ఇచ్చుటను గురించి.

- **దానియేలు 9:25-26తో మత్తయి 24:14-25**; మెస్సయ్య రాక తర్వాత హింసలను గూర్చి.
- **జకర్యా 9:9తో మత్తయి 21:1-11**; యేసు గాడిదపై ఎక్కి యెరుషలేములో ప్రవేశించుటను గూర్చి.
- **యిర్మీయా 31:31-34తో లూకా 22:17-22**; నూతన నిబంధనను స్థిరపర్చుటను గూర్చి.
- **యెషయా 53:12తో లూకా 22:37**; యేసు అక్రమకారులలో ఒకడుగా ఎంచబడుటను గూర్చి.
- **కీర్తనలు 22:14-18తో మత్తయి 27:32-50**; యేసును సిలువవేయుటను గూర్చి.
- **జకర్యా 12:10తో యోహాను 19:34-37**; మెస్సయ్య ఈటెతో పొడవబడిన విధానం గూర్చి.
- **యెషయా 53:7-8తో అపొ. కా. 8:29-35**; మన పాపములు పరిహారం కొరకు యేసు మరణించుటను గూర్చి.
- **కీర్తనలు 16:9-11తో లూకా 24:46-48** అపొ. కా. 2:22-28; యేసు పునరుత్థానం గూర్చి.

యేసుచేత నెరవేర్చబడిన అనేక పాతనిబంధన ప్రవచనాలు రెండవ కోవకు చెందిన ప్రవచనాలు. ఉదాహరణకు 1 కొరింథి 15:45లో యేసు కడపటి ఆదాముగా పిలువబడ్డాడు. ఆదాముకు మరియు యేసుకు ఉన్న పోలికలు మరియు భేదాలు రోమా 5:12లోనూ 1 కొరింథి 15:20-23; 40-50లోనూ వివరించబడ్డాయి. యేసు మరియు ఆదాము రెండు క్రొత్త మానవ జాతులకు మూల పురుషులు వారు చేసిన పనులవల్ల ఇద్దరూ తమ జాతిమీద చెరగని ముద్రవేశారు.



సాతాను శోధించినప్పుడు ఆదాము దేవునికి అవిధేయుడయ్యాడు



సాతాను శోధించినప్పుడు యేసు ఎదిరించాడు.

ప్రత్యేక అధ్యయనం కొరకు యేసుకు మరియు క్రింద పేర్కొనబడిన వ్యక్తులకు మధ్యగల పోలికలు మరియు భేదాలు కనుగొనండి (దీనికి ఎంతో ప్రణాళికా బద్ధంగా చాలా సమయం వెచ్చించవల్సి ఉంటుంది)

**ఆదాము,** ఆదికాండం 2, 3 అధ్యాయాలు.

**ఇస్సాకు,** ఆదికాండం 22.

**యోసేపు,** ఆదికాండం 37, 39–48 అధ్యాయాలు.

**మోషే,** నిర్గమకాండం మరియు సంఖ్యాకాండం గ్రంథాలు.

**అహరోను,** నిర్గమకాండం మరియు లేవీయకాండం గ్రంథాలు.

**యెహోషువ,** యెహోషువ గ్రంథం.

**బోయజు,** రూతు గ్రంథం.

**దావీదు** (1 సమూయేలు 16–31 మరియు 2 సమూయేలు 1–24 అధ్యాయాలు)

**ఏలియా** (1 రాజులు 17–19 అధ్యాయాలు మరియు 2 రాజులు 2వ అధ్యాయం)

**2. మీ జతపనివారితో కలిసి రాబోయే వారం కొరకు కార్యక్రమం రూపొందించుకొండి.**

మీరు విశ్వాసులను దర్శించేటప్పుడు, వారితో మీ సాక్ష్యం పంచుకొనేటప్పుడు, ప్రవక్తలు మెస్సయ్యాను గూర్చి ఏమని ప్రవచించారో వారికి వివరించండి. మనసులో అనేక అనుమానాలతో ఉన్న విశ్వాసులను దర్శించి విశ్వాసానికి గల కారణాలను గూర్చి ఆలోచించేలా వారిని ప్రోత్సహించండి. వారిని దీవించి తన మంచితనాన్ని మరియు శక్తిని వారిపట్ల చూపించమని వారితో కలిసి యేసును ప్రార్థించండి.

- మీరు శిక్షణనిస్తున్న నాయకుల సహవాసంలో బైబిల్ దేవుని వాక్యమన్న నిశ్చయతను ఇంకా పొందాల్సిన వారుంటే, వారిని కూడా ఈ అధ్యయనం చదవమని చెప్పండి.
- ఒకవేళ విశ్వాసులలో ఎవరైనా బైబిల్ స్టడీపట్ల ఆసక్తి చూపిస్తున్నట్టయితే పైన సూచించిన జాబితాలోని పాతనిబంధన నాయకులకు మరియు యేసుకు గల పోలికలను, మరియు తేడాలను కనుగొనమని చెప్పండి.

**3. మీ జతపనివారితో కలిసి ఆరాధన సమయం కొరకు కార్యక్రమాన్ని రూపొందించండి.**

విశ్వాలందరు కలసి పాతనిబంధనలోని వివిధ ప్రవచనాలను మరియు క్రొత్త నిబంధనలో వాటి నెరవేర్పును చదవాలి. ప్రతి ప్రవచనం చదివిన తర్వాత యేసు ఆ ప్రవచనాన్ని ఎలా నెరవేర్చాడో అడగండి.

గతంలో నెరవేర్చబడిన ప్రవచనాలవల్ల భవిష్యత్‌లో ఇతర ప్రవచాలు కూడా నెరవేరుతాయన్న నమ్మకం మనకు కలుగుతుందని వివరించండి.

యేసుకు మరియు పైన పేర్కొన్న పాతనిబంధన నాయకులతో కనీసం ఒకరికిగల పోలికలు మరియు భేదాలు వివరించండి.

నేపథ్య సూచనలు ఎ, బి, సి, డి. లను ఎవరికైనా అవసరమనుకొంటే వివరించండి.

పిల్లలు తాము సిద్ధం చేసుకొన్న అంశాలను పెద్దలముందు ప్రదర్శించాలి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి 1 కొరింథి 11:26 చదవండి. క్రైస్తవులు సుమారుగా 2000 సంవత్సరాల నుండి రొట్టె మరియు ద్రాక్షారసం తీసుకొంటూ మెస్సయ్యా తిరిగి వచ్చి మిగిలిన వాగ్దానాలను నెరవేరుస్తాడని ఎదురుచూస్తున్నారని వివరించండి.

**కంఠత వాక్యం :** అందరు కలిసి లూకా 24:27 కంఠస్థం చేయండి. "మోషేయు సమస్త ప్రవక్తలను మొదలుకొని లేఖనములన్నింటిలో తన్ను గూర్చిన వచనముల భావము వారికి తెలిపెను".

ఇద్దరు లేదా ముగ్గురు చొప్పున గుంపులుగా ఏర్పడి కలిసి ప్రార్థించండి యేసును గూర్చి చెప్పబడిన ప్రాచీన ప్రవచనాలను గూర్చి చర్చించండి. ప్రణాళికలు నిర్ధారించుకొండి. ఒకరినొకరు ప్రోత్సహించుకొండి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net